# దశ

నిజం.. నిర్భయంగా..

WWW.DASHANEWS.COM

గురువారం 29 05 2025


సంపుటి 1 సంచిక 30

UDYAM / TS-09-0148996











## ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో ఆఫీస్‌లో ఏసీబీ రైడ్స్

ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ దాడులు జరిపింది. ఆదిభట్లకు సంబంధించిన ఓ భూమి విషయంలో డబ్బులు తీసుకున్నట్లు ఆరోపణలు రావడంతో గత కొంతకాలంగా రెవెన్యూ అధికారులపై ఏసీబీ అధికారులు నిఘా పెట్టారు. ఎమ్మార్వో కార్యాలయంలో ఆర్ఐ కృష్ణను ఏసీబీ అధికారులు విచారించారు.

దశ , రంగారెడ్డి



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోగల బి.ఎం.ఆర్ సార్థ కన్వెన్షన్ హాల్ లో బుధవారం ఎం వెంకటరెడ్డి, కవితల కుమార్తె, డిప్యూటీ డైరెక్టర్ జల వనరుల శాఖ మల్లికా దేవి- సోమశేఖర్, కుమారుడు శుభానివాస్, శరణ్య రెడ్డిల నిశ్చితార్థ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్ చార్జీ కడియం రామచంద్రయ్య, కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు దండ శ్రీనివాస్ రెడ్డి, రెడ్డి జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షులు సామ మహేందర్ రెడ్డి, నేతి పార్థసారథి, నేతి కమలాకర్, కుకునూరి ధర్మారెడ్డి, వడ్డానం కిరణ్, బూర మాల్సూర్ గౌడ్, కడియం కళ్యాన్, దాస్ తదితరులు పాల్గొన్నారు.

(దశ, ఇబ్రహీంపట్నం



## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి , సినీ నటుడు నందమూరి తారకరామారావు 102 వ జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నల్లాల బావి సెంటర్లో ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు, పెద్దిరెడ్డి కళ్యాణ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీ రామారావు చలనచిత్ర పరిశ్రమలతో పాటు, ముఖ్యమంత్రిగా ప్రజలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు .

దశ , సూర్యాపేట



## అక్రమ నిర్మాణాలకు అడ్డేది..!

పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతున్నాయి. కింది స్థాయి సిబ్బంది చేతివాటం, అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా అక్రమ నిర్మాణదారులు స్పీడు పెంచారు. కొంత మంది నిర్మాణ దారులు మున్సిపాలిటీలో కొత్తగా విలీనమైన గ్రామాలలో ఎలాంటి అనుమతులు తీసుకుండానే వ్యవసాయ క్షేత్రాలలో భారీ ఎత్తున షెడ్లు నిర్మిస్తున్నారు.

2

# చదువుతోనే గుర్తింపు

### సమాజంలో అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది

### కార్పొరేట్ విద్యా సంస్థలతో పోటీ పడేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నాం

### గురుకుల అవార్డుల ప్రధానోత్స కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి



**దశ , హైదరాబాద్:**

సమాజంలో రుగ్మతలు అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. బంజారాహిల్స్‌లో బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో గురుకుల అవార్డుల ప్రధానోత్స కార్యక్రమంలో సిఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోఠిలోని మహిళా కళాశాలకు వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని పేర్కొన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని తెలిపారు. పాలితులుగా ఉన్నా ఎస్సి, ఎస్టిలను పాలకులుగా మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే అని గుర్తు చేశారు. చాలామంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదని.. చదువు మాత్రమే అని సిఎం అన్నారు. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువులతోనే సాధ్యమవుతోందని తెలిపారు. కార్పొరేట్ విద్యా సంస్థలతో పోటీ పడేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నామని సిఎం పేర్కొన్నారు. ఒక విద్యార్థి చదువు, ఆరోగ్యం బాగుండాలంటే.. పరిసరాలు, మౌలిక వసతులు బాగుండాలని అన్నారు. ఎస్సి, ఎస్టి, బిసిల పిల్లలకు చదువులు వద్దు, కులవృత్తులు మాత్రమే చేసుకోవాలని గత పాలకులు భావించారని.. దళితులు, బిసిలు గొర్రెలు, బర్రెలు, చేపలు పెంచుకుంటూ ఉండాలన్నట్లుగా మాజీ సిఎం వ్యవహరించారని మండిపడ్డారు. తెలంగాణ వస్తే ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారని పేర్కొన్నారు. మాజీ సిఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు కానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదని అన్నారు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే.. మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. కానీ, ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందని స్పష్టం చేశారు.





## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి: హీరో అనిల్

### ఘనంగా హీరో అనిల్ మొగిలి పుట్టినరోజు వేడుకలు

**దశ , గజ్వేల్ :** సినీ హీరో అనిల్ మొగిలి పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు . మాజీ రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ శ్రీకారం చుట్టినటువంటి గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరితసేన లో భాగంగా గజ్వేల్ నియోజకవర్గ హరితసేన ఇంచార్జ్ గా అనిల్ మొగిలి వ్యవహరిస్తూ వినాయక ఎంటర్టైన్మెంట్స్ పథకంపై కంచర్ల సత్యనారాయణరెడ్డి, బట్టు అంజిరెడ్డి, సముద్రాల మహేష్ గౌడ్ లు సంయుక్తంగా నిర్మించిన సినిమా జాన్ జిగిరి సినిమా కథానాయకుడుగా నటిస్తునట్లు వివరించారు . తన జన్మదినోత్సవం సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గం , వర్గల్ మండలం, మక్త మైలారం గ్రామ హరితసేన కోఆర్డినేటర్ బూరుగుపల్లి శ్రీకాంత్, సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ సిహెచ్ రాజేశ్వరరావుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు . ఈ సందర్భంగా అనిల్ మొగిలి మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన సిద్దిపేట జిల్లా హరితసేన ఇంచార్జ్ చెప్యాల రాజేశ్వర్ రావు, మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్‌కుమార్ గారి హరితసేన లో భాగంగా మొక్కలు నాటడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. మానవ మనుగడకు మరియు సకల జీవ రాషులకు మొక్కల అవసరం ఎంతో ఉంది అన్నారు. ప్రతీ ఒక్కరు మూడు మొక్కలు నాటాలని తనకు ఇంతమంచి అవకాశం కల్పించిన వారికీ, తనకు శుభాకాంక్షలు తెలిపిన అందరికి ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమం లో హరితసేన సభ్యులు లోకేష్ మొగిలి, శ్రీకాంత్, కొటోజు శ్రీకాంత్, కార్తీక్, శ్రీకాంత్ రావ్, సతీష్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పాలనలో కేసీఆర్ ని మించినోడు లేడు

### మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి

**దశ , సూర్యాపేట:** ప్రజా సంక్షేమ పాలనలో కేసీఆర్ మించినోడు మరి యొకరు లేరని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తెలిపారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేసి మాట్లాడారు. తెలంగాణ ప్రథమ ముఖ్య మంత్రి కేసీఆర్ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రపంచంలో మరెక్కడా లేవన్నారు. అడినవే కాకుండా అవసరమున్న అనేక పథకాలు ప్రవేశ పెట్టిన ఘనత కెసిఆర్ ది అన్నారు. ఇప్పటికీ కేసీఆర్ పథకాలే తప్ప ప్రజల కు కొత్తగా ఒరిగింది ఏమి లేదు అన్నారు. మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయలేక చేతులెత్తిందన్నారు. ఎన్నికల సమయంలో 6 గ్యారంటీలు,420 హామీలు ఏమైనవో తెలియదు అన్నారు.

## ఫిర్యాదులకు తక్షణమే స్పందించి.. పరిష్కరించాలి

### రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు



**దశ, రంగారెడ్డి :** పోలీస్టేషన్లలో ఉన్న వర్టికల్స్ పనితీరు సక్రమంగా ఉండాలని వాటిని ప్రతిరోజు పర్యవేక్షిస్తూ ఉండాలని, బ్లూ కోల్ట్, డయల్ 100 మీద ప్రతిరోజు రివ్యూ చేసుకోవాలని రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు సూచించారు. బుధవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ నేరేడ్ మెట్ లో మల్కాజిగిరి, ఎల్బీనగర్, మహేశ్వరం, యాదాద్రి భోనగిరి జోన్ ల డీసీపీలు, అడిషనల్ డీసీపీలు, ఎసిపిలు, సీఐలతో క్రైమ్ రివ్యూ మీటింగ్ నిర్వహించారు. శాంతిభద్రతలు, నేర దర్యాప్తులకు సంబంధించిన కీలక అంశాలపై పనితీరు మరియు పురోగతిపై సమీక్ష నిర్వహించారు. దర్యాప్తు సమగ్రవంతంగా జరిగే విధంగా, నేరస్తులకు శిక్షలు పడే విధంగా దర్యాప్తు చేయాలని సూచించారు. కేసులు మరియు కౌంటర్ కేసులలో అసలు నిందితులను ఎలా గుర్తించాలి? అట్టి కేసుల విచారణను ఎలా చేపట్టాలి మరియు బాధితులకు ఎలా న్యాయం చేయాలి అనే విషయాలను చాలా నిర్మాణాత్మకంగా వివరించారు. రాబోయే బక్రీద్ పండుగను దృష్టిలో ఉంచుకుని పెట్రోలింగ్, చెక్‌పోస్టుల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి పివి పద్మజా , ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్ , భువనగిరి డిసిపి అక్షన్ష్ యాదవ్ , డీసీపీ మహేశ్వరం సునీతా రెడ్డి, డిసిపి ఎస్బి జి నర్సింహారెడ్డి, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డీసీపీ అడ్మిన్ ఇందిరా, అడిషనల్ డీసీపీ లు, ఎసిపిలు తదితరులు పాల్గొన్నారు.



## మంచాల పాఠశాలకు విద్యా కమిషనర్ చైర్మన్ ఆకునూరి మురళి

**ఈదశ , మంచాల :** మంచాల గ్రామంలో ని పాఠశాల ప్రాంగణంలో జూన్ ఆరో తారీకు విద్యార్థుల తల్లిదండ్రులు, యువకులు, యువతులు సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సేవకుల తో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని ఈ సమావేశానికిప్రతి ఒక్కరు సకాలంలో హాజరుకావాలని రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుసింధర్ రావు అన్నారు . బుధవారం మంచాల పాఠశాలకు రాష్ట్ర విద్యా కమిషనర్ చైర్మన్ ఆకునూరి మురళి , రాష్ట్ర విద్యా కమిషనర్ సభ్యురాలు పద్మ జ జోష్ణ పాఠశాలను సందర్శించారు . మంచాల పాఠశాలను భారతీయ విద్యా భవన్ పాఠశాల లాగా అభివృద్ధి చేయడానికి ఈరోజు ముందుకు రావడం జరిగిందన్నారు .

## ప్రభుత్వ ఆసుపత్రి లో జిల్లా కలెక్టర్ సతీమణికి కాన్పు



**దశ , భద్రాద్రి కొత్తగూడెం:** ప్రభుత్వ ఆసుపత్రి లో జిల్లా కలెక్టర్ సతీమణికి కాన్పు జరిగింది. భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రి లో జిల్లా కలెక్టర్ జీతేష్ వి పాటిల్ సతీమణి శ్రద్ధ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. తల్లీ, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు. కలెక్టర్ సతీమణి చాలకాలం గా పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి లోనే పరీక్షలు చేయించుకుంటున్నారు. కలెక్టర్ ప్రభుత్వ వైద్యం పై నమ్మకం పెంచారు.

దశ
నిజం.. నిర్భయంగా..


02
గురువారం
29-5-2025
WWW.
DASHANEWS
.COM

## పెద్దల మాటలు - సద్ది మూటలు

పురుగు మనసు పురుగుకి పురుగు లోకాన్ని కల్పించి చూపు తుంది. పక్షి మనను పక్షికి. రాజు మనసు రాజుకి. లోభి మనసు లోభికి, అసలు యీ పురుగులూ, పక్షులూ, రాజులూ, లోభులూ యెవరూ లేరేమో! వుత్త మనసులేనేమో! అసలు ఒక్క మనసే ఇన్ని మనసులుగా లోకాలు కల్పించుకుని క్రీడిస్తోందేమో! కాని సౌంద ర్యాన్ని కల్పించుకోగల శ శక్తి నాకు వొస్తే, ఛి—— నీ సౌందర్యాన్ని ఇంకెవరిలోనూ కల్పించుకోలేనా? కాని నువ్వు ఆధారంగాలేనిది కల్పించుకోలేను, ఎవరూ నువ్వు కారు నాకు. కాని నేను నీలో చూసిన అందాలన్నీ, ఆకర్షణలన్నీ ఇంకెవరన్నా నీలో చూడగలరా? వీల్లేదు చూడలేరు. చూడానికి వీలూ లేదు. వొప్పుకోను వారికా శక్తి వుందిఅని. కాని నీలో అంత సౌందర్యం నిజంగా లేదా? వుంటే వారి అందరికీ కనపడదా? వుంది. కాని కనపడదు. అంటాను, నాకు వెఱ్ఱా! అహంభావమా?

**— గుడిపాటి వెంకటాచలం మ్యూజింగ్స్ నుండి**

# అక్రమ నిర్మాణాలకు అడ్డేది..!



తరమతి పేట శివారులో అనుమతులు లేకుండా నిర్మించిన షెడ్



గౌరెల్లిలో కల్వర్టుపై నిర్మిస్తున్న సెల్లార్ నిర్మాణం



గౌరెల్లి గ్రామంలో వ్యవసాయ భూమి లో షెడ్ నిర్మాణం

- పెద్ద అంబర్‌పేట్ మున్సిపల్ లో జోరుగా నిర్మాణాలు
- మున్సిపల్ ఆదాయానికి గండికొడుతున్న అక్రమార్కులు
- చోద్యం చూస్తున్న వార్డు అధికారులు
- కొత్తగా విలీనమైన గ్రామాలలో భారీ ఎత్తున దర్శమిస్తున్న షెడ్లు
- ఉన్నతాధికారుల అధికారుల దృష్టికి తీసుకొచ్చిన.. ఫలితం శూన్యం

**దశ ,అబ్దుల్లాపూర్‌మెట్ :** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో అక్రమ నిర్మాణాల జోరు కొనసాగుతున్నాయి. కింది స్థాయి సిబ్బంది చేతివాటం, అధికారుల పర్యవేక్షణ లేని కారణంగా అక్రమ నిర్మాణదారులు స్పీడు పెంచారు. కొంత మంది నిర్మాణ దారులు మున్సిపాలిటీలో కొత్తగా విలీనమైన గ్రామాలలో ఎలాంటి అనుమతులు తీసుకుండానే వ్యవసాయ క్షేత్రాలలో భారీ ఎత్తున షెడ్లు నిర్మిస్తున్నారు. మరికొంత మంది ఎలాంటి పర్మిషన్లు లేకుండా రిసార్ట్‌లు నిర్మిస్తున్నారు. అనుమతులు గురించి తెలుసుకునే క్రమంలో నా భూమిలోనే రిసార్ట్ నిర్మించుకున్నాను.. అలాంటి అనుమతులు ఎందుకు అన్నట్లు ఎదురు ప్రశ్నలు వేస్తున్నారంటే అక్రమారేకులు ఎంతకు తెలగించారో ఇట్టె అర్థమవుతుంది. ఇలాంటి నిర్మాణాలు తాజా మాజీ ప్రజాప్రతినిధులు కనుసన్నల్లో జరుగుతున్నట్లు తెలుస్తుంది. ఫలితంగా మున్సిపాలిటీ పన్నులు రూపంలో రావాల్సిన నిధులకు గండి కొడుతున్నారు అక్రమార్కులు. దీంతో మున్సిపాలిటీకి చెందిన టౌన్ ప్లానింగ్ అధికారులు, మున్సిపాలిటీ అధికారుల పనితీరు ఎలా ఉందో అర్థమవుతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కొత్తగా విలీనమైన గౌరెల్లిలో ఓ వ్యవసాయ క్షేత్రంలో భారీ ఎత్తున షెడ్డు నిర్మిస్తున్నారు. అదే విధంగా తారామతిపేట గ్రామ రెవెన్యూ పరిధి గౌరెల్లి నుంచి ఓఆర్ ఆర్ వెళ్లే రోడ్డు అనుకుని ఎలాంటి అనుమతులు తీసుకుండానే రిసార్ట్ నిర్మించారు. అలాగే కవాడిపల్లి నుంచి బండరావిరాల వెళ్లే రోడ్డు ఓ సిమెంట్ ఇటుకలు తయారు చేసే షెడ్ వెలసింది. ఈ నిర్మాణాలన్నీ స్థానిక వార్డు అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయని గుసగుసను వినిపిస్తున్నాయి . ఈ అక్రమ నిర్మాణాలపై ఇప్పటికైనా అధికారులు స్పందించి పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణలపై చర్యలు తీసుకోవాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.

## శ్రీకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నగదు బహుమతులు ప్రధానం



**దశ, సూర్యాపేట:** శ్రీకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో పదో తరగతిలో 450 మార్కులు పైగా ఉత్తీర్ణత సాధించిన యాదవ సంఘం విద్యార్థిని విద్యార్థులకు శ్రీకృష్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఐఎంఐ ఫంక్షన్ హాల్ లో నగదు బహుమతితో పాటు షీల్డులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగ యాదవ్, కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్, బీసీ సంఘం నాయకులు ఒట్టే జానయ్య యాదవ్, శ్రీకృష్ణ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ ఊర రామమూర్తి, యాదవ సంఘం నాయకులు, సీనియర్ జర్నలిస్ట్ వజ్జ వీరయ్య యాదవ్, లింగమంతుల స్వామి దేవాలయం చైర్మన్ పోలే బోయిన నర్సయ్య యాదవ్, ఊర గాయత్రి, తదితరులు పాల్గొన్నారు..

## కుక్కల దాడిలో 37 గొర్రెలు మృతి; 15 గొర్రెలకు గాయాలు

**దశ, మహేశ్వరం:** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని దయ్యాల గుండు తండాలో రమావత్ డాక్యా కి చెందిన గొర్రెల మందల పై కుక్కలు మూకుమ్మడిగా దాడి చేయడంతో 37 గొర్రెలు మృతి 15 గొర్రెలు గాయాలు అయ్యాయి. గొర్రెల మందపై కుక్కలు మూకుమ్మడిగా దాడి చేయడంతో ఐదు లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని యజమాని బోరున విలపిస్తున్నాడు. ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని గొర్రెల యజమాని రమావత్ డాక్యా ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాడు. వెటర్నటీ అసిస్టెంట్ డైరెక్టర్ లలిత గొర్రెల మృతి జరిగిన నష్టం పై ప్రభుత్వానికి నివేదికను అందజేయడం జరుగుతుందని తెలిపారు.




## శిశు విక్రయాల ముఠా అరెస్టు

**దశ, సూర్యాపేట:** సూర్యాపేట సీసీఎస్ పోలీసులు ఒక అక్రమ శిశు విక్రయాల ముఠా ను అదుపులోకి తీసుకున్నారు. ముఠాలో ఆరుగురు మహిళలు, నలుగురు పురుషులున్నారు. ముఠా నుంచి 16 నెలల మగ శిశువు స్వాధీనం చేసుకున్నారు. శిశువును.. చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు అప్పగించారు. రాజస్థాన్, అలహాబాద్, గుజరాత్ రాష్ట్రాల నుంచి 22 మంది శిశువులను తెచ్చి విక్రయించినట్లు గుర్తించారు. ఒక్కో శిశువుకు.. 3 లక్షల నుంచి 7 లక్షల వరకు విక్రయించినట్లు సమాచారం. నిందితుల్లో.. హైదరాబాద్, సూర్యాపేట, విజయవాడ వాసులు వున్నారు. గతంలోను నిందితులపై శిశు విక్రయాల కేసులున్నట్లు సమాచారం.

## ఏసీబీ వలలో ముషీరాబాద్ ఆర్ఐ

దశ, హైదరాబాద్: ముషీరాబాద్ ఎమ్మార్వో కార్యాలయంలో ఏసీబీ సోదాలు జరిపింది. ఫ్యామిలీ సర్టిఫికెట్ కోసం లంచం డిమాండ్ చేసిన ఆర్ఐ మహేశ్, 1 లక్ష 30 వేలు లంచం డిమాండ్ చేసినట్లు గుర్తించింది. 25 వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఎమ్మార్వో కార్యాలయంలో తోపాటు మహేశ్ నివాసంలో సోదాలు చేస్తున్నారు. ఆర్ఐ మహేశ్ ను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు

# 30న కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాలు



- సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏర్పుల నరసింహా

**దశ, అబ్దుల్లాపూర్‌మెట్:** ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని కూలి రేట్లు పని దినాలు పెంచాలని ఈనెల 30వ తారీకు కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు ఉపాధి కూలీలందరూ అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏర్పుల నరసింహ కోరారు. మండలంలో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు గత రెండు నెలలుగా బిల్లులు రావడం లేదని, కేంద్రంలో బిజెపి అధికారులకు వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేయాలని ఉద్దేశంతో గత ప్రభుత్వం ఇచ్చినటువంటి సౌకర్యాలను గడ్డపారలు, పారలు ఇవ్వడం లేదన్నారు . గతంలో మంచినీళ్లకు, గడ్డపార మోనో కు , మేటిలకు , మెడికల్ కిట్లు, ఎండలో టెంటు, మూడు కిలోమీటర్ల దూరం పోతే చార్జీలు, లాంటి సౌకర్యాలు ఇప్పటి ప్రభుత్వం తీసివేసి కుమ్మనలేక పొగ పెట్టే విధంగా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని బిజెపి ప్రభుత్వం ఎత్తివేయాలని చూస్తుందని అన్నారు. రెండు నెలలుగా, ఎర్రటి ఎండలో పనిచేస్తున్న, ఇప్పటివరకు బిల్లులు రాలేదని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకి గత నాలుగు నెలలుగా జీతాలు లేవు అంటే, బిల్లులు సరిగా రాకుండా మేటీలకు జీతాలు సరిగా ఇవ్వకుండా చేయడం అంటే కూలీలందరూ బిల్లులు సకాలంలో రావట్లేదని విరక్తితో పనులు మానేసే విధంగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సౌకర్యాలు అన్ని కల్పించి పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని, జాతీయ ఉపాధి హామీ పథకం కి అదనంగా నిధులు కేటాయించి, వందరోజుల పనిని 200 చేస్తూ కొలత పద్ధతి తీసివేసి కూలి ఆరు వందలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వర్గాల ముత్యాలు, కూలీలు అనూష సుజాత ఇందిరా పోచమ్మ రాజమణి అనిత, చంద్రకళ ఉన్నారు.

## జ్యోతిష్యం పేరుతో మహిళను మోసం చేసిన వ్యక్తి అరెస్టు

**దశ, నాగోల్:** జ్యోతిష్యం పేరుతో ఓ మహిళను మోసం చేసిన విషయంలో ఓ వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు నాగోల్ పోలీసులు తెలిపారు. వివరాల్లోకి వెళితే నాగోల్ జైపూర్ కాలనీలో జ్యోతిష్యాలయం నడుపుతున్న సిరిగిరి సాయికుమార్ ఓ మహిళను పూజల పేరుతో మోసం చేసినట్లు కేసు నమోదు కావడంతో రంగంలోకి దిగిన పోలీసులు సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. మేడ్చల్ జిల్లా బోడుప్పల్ చెందిన వ్యక్తిగా గుర్తించారు. కేసు చేదించడంలో చకచక్యంగా వ్యవహరించిన నాగోల్ ఇన్స్పెక్టర్ సూర్య నాయక్, ఎస్ఐ శివ నాగ ప్రసాద్, సిబ్బంది సుభాష్, సాయిసష్ లను ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ క్రిష్ణయ్యలు అభినందించారు.



## ఆరోగ్యశాఖ మంత్రిని కలిసిన దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోవర్ధన్

- వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం అందజేత

**దశ, అబ్దుల్లాపూర్ మెట్ :** కొండాపూర్ హాస్పిటల్ లోనే వికలాంగుల సదరం క్యాంపులను యధావిధిగా కొనసాగించాలని , వచ్చేవారం నుండి క్యాంపులు జరిపించాలని దివ్యాంగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోవర్ధన్‌కోరారు.బుధవారం ఆరోగ్యశాఖమంత్రిదామోదర్ రాజనర్సింహ ని ఆయన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు.వికలాంగుల సదరం క్యాంపులు రంగారెడ్డి జిల్లా ఏరియా హాస్పిటల్ కొండాపూర్ వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ లో గత 15 సంవత్సరాలుగా సదరం క్యాంపులు ఏరియా హాస్పిటల్ నందు జరుగుతుండేవి కానీ ఇప్పుడు యు డి కార్డు సదరం ఇస్తామని ప్రకటించి ఐదు నెలలు గడుస్తుంది కానీ ఇంతవరకు ఎటువంటి క్యాంపులు జరగలేదన్నారు . కొండాపూర్ హాస్పిటల్ ని తీసివేసి బదులుగా గాంధీ హాస్పిటల్ ని చేర్చడం జరిగింది కొండాపూర్ హాస్పిటల్ పరిధిలో 8 మండలాలు ఉన్నాయి ఆయా మండలాలలో ఉన్న వికలాంగులకు గాంధీ హాస్పిటల్ కు రావడానికి ట్రాఫిక్ సమస్య తీవ్ర ఇబ్బందికి గురిచేస్తుందని అన్నారు. అధికారులతో మాట్లాడుతానని మంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వికలాంగుల సమైక్య అధ్యక్షులు వి నరసింహ చారి, వివిధ సంఘాల నాయకులు సురేష్, ప్రణీత్ సింగ్, జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రిలో చింతపండు చోరీ యత్నం



**దశ ,యాదాద్రి:** తెలంగాణ ఆధ్యాత్మిక కేంద్రమైన యాదగిరిగుట్టపై చోరీ యత్నం కలకలం రేపింది! ఏకంగా ఆలయ ప్రసాద తయారీ కేంద్రం నుంచే చింతపండు బస్తాలను చోరీ చేయడానికి ప్రయత్నించారు! అందులోనూ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులే ఈ చేతివాటం ప్రదర్శించడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొండపైన ఉన్న ప్రసాద తయారీ కేంద్రం నుంచి కన్వేయర్ బెల్టు ద్వారా చింతపండు బస్తాలను బయటకు తెచ్చి, కారులో తరలించడానికి ప్రయత్నిస్తుండగా... పెట్రోలింగ్కు వచ్చిన పోలీసులు వారిని చూశారు. పోలీసులను చూడగానే సదరు ఉద్యోగులు కారు, చింతపండు బస్తాలను వదిలేసి పారిపోయారు. వెంటనే స్పందించిన పోలీసులు 10 చింతపండు బస్తాలను స్వాధీనం చేసుకున్నారు.ఘటన అనంతరం చోరీకి యత్నించిన ఇద్దరు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పోలీసులు పట్టుకున్నారు. అయితే, ఈ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల చేతివాటం వెనుక ఆలయ ఉన్నతాధికారుల హస్తం కూడా ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆలయానికి భద్రత కల్పిస్తున్న ఎస్పీఎఫ్ (స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ) పోలీసుల నిర్లక్ష్యమే ఈ ఘటనకు కారణమంటూ భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



## జిల్లా పోలీసు అడ్మిన్ అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రవీందర్ రెడ్డి

- శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ నర్సింహ
- బదిలీపై వెళ్తున్న అదనపు ఎస్పి నాగేశ్వరరావు ని ఘనంగా సన్మానించిన ఎస్పీ

**దశ, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా పోలీసు అడ్మిన్ అదనపు ఎస్పి గా పనిచేస్తున్న నాగేశ్వరరావు బదిలీ ఆయన విషయం తెలిసినదే. ఆయన స్థానంలో అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి అదనపు ఎస్పి అడ్మిన్ గా బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మర్యాదపూర్వకంగా ఎస్పికి కలిసి పుష్ప గుచ్చం అందించారు. ఎస్పీ శుభాకాంక్షలు తెలిపి ఉత్తమమైన సేవలు అందించాలని కోరారు. బదిలీపై వెళ్తున్న అదనపు ఎస్పి నాగేశ్వరావు గారిని ఘనంగా సన్మానించినారు. దీర్ఘకాలం జిల్లా పోలీస్ శాఖలో సేవలు అందించినందుకు ఎస్పీ నాగేశ్వరరావు ను అభినందించారు.